




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం








•సంపుటి : 4 •సంచిక : 232 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 19 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్తశకం..




**అక్షరవిజేత తెలంగాణ:** ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన్నప్పటికీ తెలంగాణలో పదేళ్ల అధికారంలోకి రాలేకపోయింది కాంగ్రెస్ పార్టీ. అలాంటి పార్టీని టీపీసీసీ చీఫ్ గా ఒడ్డున పడేసిన రేవంత్ రెడ్డి సీఎం అయి ఆ బాధ్యతల నుంచి తప్పుకొన్నారు.. మరి ఆ స్థానంలోకి వచ్చేది ఎవరు? అనేది అత్యంత ఉత్కంఠ నెలకొంది. దీనికి తెరదించుతూ తొలి నుంచి పార్టీనే నమ్ముకున్న, రేవంత్ కు అన్ని విధాలా సహకరించిన మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. ఆయన బాధ్యతల స్వీకారంతోనే తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త శకం మొదలైంది. ఇప్పటివరకు పలు సామాజికవర్గాలు టీపీసీసీ చీఫ్ బాధ్యతలు చేపట్టాయి. కానీ, తొలిసారిగా గౌడ్ వర్గానికి చెందిన నాయకుడు టీపీసీసీ చీఫ్ కావడమే ఇక్కడ విశేషం.

**వెలమ నుంచి మాల వరకు** ఉమ్మడి ఏపీలో పీసీసీ అధ్యక్షులుగా వ్యవహరించినవారిలో వెలమ (జలగం వెంగళరావు -2సార్లు), గడ్డం వెంకటస్వామి (మాల) వంటి దిగ్గజ నాయకులతో పాటు కొణిజేటి రోశయ్య (వైశ్య), ఎం.సత్యనారాయణరావు (వెలమ) వంటి సీనియర్లు ఉన్నారు. ఇక రెడ్డి వర్గానికి చెందినవారి సంఖ్య చాలా పెద్దదే. నీలం సంజీవరెడ్డి నుంచి నేటి విభజిత ఏపీలో వైఎస్ షర్మిల వరకు ఉన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు ఏపీసీసీ చీఫ్ పదవిని చేపట్టారు. మున్నూరు కాపు, కాపు సామాజిక వర్గానికి చెందిన మల్లిపూడి పల్లంరాజు, కె.కేశవరావు, వి.హనుమంతరావు, డి.శ్రీనివాస్, బొత్స సత్యనారాయణ తదితరులున్నారు. మరోవైపు కోన ప్రభాకర్ రావు వంటి బ్రాహ్మణ నాయకుడూ ఏపీసీసీ అధ్యక్షుడు అయ్యారు. ఇక తెలంగాణ ఏర్పాటుతోనే పొన్నాల లక్ష్మయ్య (మున్నూరు కాపు)కు చాన్స్ దక్కింది. ఆ తర్వాత తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈసారి తెలంగాణలో గౌడ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి అవకాశం వచ్చింది.

**ముందుంది మహా స్థానిక సమరం** కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా టీపీసీసీ చీఫ్ కావడం అంటే మామూలు మాటలు కాదు. మహేష్ గౌడ్ కు ఇప్పుడు ఆ అరుదైన అవకాశం దక్కింది. అయితే, అదే ఇప్పుడు ముళ్ల కిరీటం కూడా. పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉండడంతో తెలంగాణలో కాంగ్రెస్ క్యాడర్ బాగా బలహీనపడింది. అప్పట్లో ఎమ్మెల్యేలే కాదు.. ద్వితీయ శ్రేణి నాయకులూ పార్టీని వీడి వెళ్లిపోయారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చింది కాబట్టి మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తుంటారు. ఇది సహజమే. అయితే, పదేళ్లుగా అంటిపెట్టుకున్న కార్యకర్తలకు న్యాయం చేయడంతో పాటు కొత్తవారితో సమతూకం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక మరో ముఖ్య సంగతి స్థానిక సంస్థల ఎన్నికలు.

**జీహెచ్ఎంసీనీ కొట్టాలి..** 2009 తర్వాత గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగురలేదు. అప్పుడు మేయర్ గా ఎన్నికైన నాయకురాలు పార్టీలోనే లేరు. ఇప్పుడు జీహెచ్ఎంసీలో అసలు బలమే లేదు. బీఆర్ఎస్, బీజేపీ, మజ్లిస్ తర్వాత నాలుగో స్థానంలో ఉంది కాంగ్రెస్. ఇక కుంభస్థలంగా భావించే వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలను కొట్టాలి. అంతకుముందే జరగనున్న పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ గెలుపొందాలి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లనూ కైవసం చేసుకోవాలి. రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దూకుడు టీపీసీసీ చీఫ్ గా మహేష్ గౌడ్ కు అది కొంత ప్లస్ పాయింటే. ఇదే సమయంలో పార్టీపై పట్టు సాధించాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కూడా ముఖ్యమే. తద్వారా వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయానికి కాంగ్రెస్ బలంగా ఉండే వీలుంటుంది. మొత్తమ్మీద చెప్పాలంటే.. అన్నప్రాసన నాడే ఆవకాయ అన్న సామెతకు తగ్గట్లు టీపీసీసీ చీఫ్ గా మహేష్ గౌడ్ కు తొలి ఏడాదిలోనే అనేక సవాళ్లు ఎదురవనున్నాయి.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.

### ప్రవాసి మిత్ర రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశీ పరికి పండ్ల



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రా ప్రభుత్వం సెప్టెంబర్ 17 న విడుదల చేసిన కీలక ఉత్తర్వులు జి ఓ.యం ఎస్. 205 లో పేర్కొన్న విధంగా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ హైదారాబాద్ నందు శుక్రవారం ఈ నెల 20 న నూతనంగా "ప్రవాసి ప్రజావాణి" పేరట ప్రారంభించనున్నారు, ఇందులో ముఖ్యంగా గల్ఫ్ తో పాటు విదేశాలలో ఉపాధికోసం వెళ్లిన మన కార్మికులు ఎదుర్కుంటున్న అనేక ఇబ్బందులకు పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన దరిమిల ప్రజా భవన్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ఐ. ఏ. యస్. నేరుగా వినతులు స్వీకరించి తదనుగుణంగా చర్యలు చేపట్టనున్నారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తోన్న తెలంగాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది .-గల్ఫ్ కార్మికులు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారం. 2023 డిసెంబర్ 7 నుంచి చోటు చేసుకున్న ఘటనలకు ఇది వర్తిస్తుంది.

గల్ఫ్ కార్మికుల స్థితిగతుల అధ్యయనానికి అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

-ప్రజా భవన్ లో కొనసాగుతోన్న ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా "ప్రవాసి ప్రజావాణి" కౌంటర్ ఏర్పాటు

ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం. ఇట్టి అవకాశాన్ని రాష్ట్రా లోని బాధిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రవాసి ప్రజావాణి కి హాజరయ్యే వారు దరఖాస్తుతో పాటు తగిన సంబధిత పత్రాలు తప్పకుండా తీసుకుని వెళ్లాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల కోరుతున్నారు.

## కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఏసీబీ దాడులు..

### - రూ.1.14లక్షల లంచం తీసుకుంటూ చిక్కిన హార్టికల్చర్ అధికారి..!



**అక్షరవిజేత కొత్తగూడెం :** కొత్తగూడెం కలెక్టర్‌లో బుధవారం అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. డ్రిప్ ఇరిగేషన్‌కు అనుమతి కోసం లంచం తీసుకుంటుండగా జిల్లా హార్టికల్చర్ అధికారిని అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హార్టికల్చర్‌ఆఫీసర్ సూర్య నారాయణ డ్రిప్ ఇరిగేషన్ పర్మిషన్ కోసం రూ.1.14లక్షలు తీసుకుంటుండగా అధికారులు వలేసి పట్టుకున్నారు. హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు చేస్తున్నట్లు ఏబీసీ డీఎస్పీ రమేశ్ తెలిపారు. డ్రిప్‌కు సంబంధించిన ఫైల్స్‌ను ప్రాసెస్ చేసేందుకు, మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్‌తో పొలాలను పరిశీలించేందుకు, బిల్లులు కలెక్టర్‌కు పంపేందుకు పాల్వంచ, ములకలపల్లి, దమ్మపేట మండలాల్లో రైతులకు సంబంధించిన 15 మంది నుంచి దాదాపు 14.17లక్షల పనులకు గాను లంచం డిమాండ్ చేయగా.. బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. ఈ మేరకు ఏసీబీ అధికారులును హార్టికల్చర్ అధికారిని వలవేసి పట్టుకున్నారు. ఎవరైనా అధికారులు పనులు చేసేందుకు లంచం డిమాండ్ చేస్తే తమను ఆశ్రయించాలని ఏసీబీ అధికారులు కోరారు. జిల్లా అధికారిని వరంగల్ సెషన్స్ కోర్టు జడ్జి ముందు హాజరుపరుచనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## డీఎస్పీగా జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చిన బాక్సర్ నిఖత్ జరీన్

**అక్షరవిజేత తెలంగాణ:** ప్రముఖ మహిళా బాక్సన్ నిఖత్ జరీన్ డీఎస్పీ (స్పెషల్ పోలీస్) జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చింది. బుధవారం డీజీపీ జితేందర్‌కు జాయినింగ్ రిపోర్ట్‌ను అందించింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన నికత్ జరీన్ బాక్సింగ్‌లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ నిలిచింది. అలాగే, కామన్వెల్త్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్‌ను, ఏషియన్ గేమ్స్‌లో కాంస్య పతకం గెలిచిన విషయం తెలిసిందే. ఇటీవల ప్యారిస్‌లో ముగిసిన ఒలింపిక్స్ క్రీడల్లో ఆమె పాల్గొన్నారు. నిఖత్ జరీన్‌ను డిఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో డీఎస్పీ (స్పెషల్ పోలీస్)గా నిఖత్ జాయినింగ్ రిపోర్ట్‌ను డీజీపీకి అందించింది. ఈ సందర్భంగా నిఖత్‌కు డీజీపీ జితేందర్‌తో పాటు శాంతిభద్రతల అడిషనల్ డీజీపీ మహేశ్ భగవత్ శుభాకాంక్షలు తెలిపారు.

# 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న అధిష్టానంతో సత్సంబంధాలు కొనసాగింపు

**-వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తమకే కేటాయించాలి**

**-జంపు జిలానీలకు నామినేటెడ్ పదవులు ఇవ్వరాదు**

**-మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న వ్యక్తులకే వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి**

**-అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపుకు కృషి**

**-బీసీ జనరల్ ఉన్నదన్న సమాచారంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశిస్తున్నా**

**-వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశిస్తున్న తాండ్ర రమేష్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** నాకు ఓటు హక్కు వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మద్గుల్ చిట్టెంపల్లి గ్రామ నివాసి తాండ్ర రమేష్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మీడియా ముఖంగా మాట్లాడుతూ, జంపు జిలానీలకు నామినేటెడ్ పదవులలో అవకాశం ఇవ్వరాదని, వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్తారని అన్నారు. పార్టీని నమ్ముకొని సంవత్సరాల నుండి ఒకే పార్టీలో కొనసాగుతున్న వారికే నామినేటెడ్ పదవిలో అవకాశం ఇవ్వాలని అన్నారు. ఒకవేళ జంపు జిలానీలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలంటే ఐదు సంవత్సరాల తర్వాత ఇవ్వాలని అన్నారు. తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వ్యక్తులకు పార్టీ అధిష్టానం తప్పకుండా న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వికారాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న వ్యక్తులకే ఇవ్వాలని, మార్కెట్ కమిటీ పరిధిలో లేని వ్యక్తులకు చైర్మన్ పదవి ఇవ్వరాదని అన్నారు.పార్టీ అధిష్టానంతో సత్సంబంధాలు ఉన్నాయని, నాపై నమ్మకంతో వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తమకే ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము స్వయంగా రైతునని, రైతు బాధలు తెలిసిన వ్యక్తినని ఒకవేళ తమకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తే రైతులకు న్యాయం చేస్తానని అన్నారు. గతంలో మద్గుల్ చిట్టంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశానని అన్నారు. జిల్లా సేవాదళ్ నాయకునిగా పనిచేశానని, 2006వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వికారాబాద్ మండల జడ్పీటీసీగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయానని అన్నారు. ఒకవేళ తమకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ గా అవకాశం కల్పించాలని అన్నారు. వికారాబాద్ జిల్లా ఆర్టిఏ మెంబర్గా నైనా నియమించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ మెంబర్ గా నైనా అవకాశం ఇవ్వాలని అన్నారు. పార్టీ అధిష్టానం పై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఏదో ఒక అవకాశం తమకు అధిష్టానం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### 317 జీఓ ఉద్యోగుల విషయంలో

# మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-ప్రభుత్వ కాలయాపనతో 317 జీవో బాధితుల మరణం**

**-అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే 317 జీఓ సమస్యను పరిష్కరిస్తానన్న రేవంత్ రెడ్డి**

**-317 జీవో బాధితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి**

**-కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరికాదు**

**-కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపులో 317 జీవో బాధితుల పాత్ర మరువలేనిది**

**-317 జీవో బాధితుడు రాజు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** 317 జీవో బాధితులకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని 317 జీవో బాధితుడు మంగలి రాజు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. బుధవారం మంగలి రాజు అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, గత సంవత్సరం గాంధీ జయంతి రోజున మహాత్మా గాంధీ సాక్షిగా గాంధీభవన్లో రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే 317 జీవో బాధితుల సమస్యను పరిష్కరిస్తానని ప్రతిపక్ష నేతగా, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్ష హోదాలో ఉన్నప్పుడు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత 317 జీవో బాధితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మర్చిపోయిందని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపులో 317 జీవో బాధితుల పాత్ర మరువలేనిదని, 317జీవో బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం 317 జీవో బాధితులకు తీవ్ర అన్యాయం చేసిందని, కెసిఆర్ ప్రభుత్వం ఓడిపోవడానికి ప్రధాన కారణం 317 జీవో బాధితుల ఆవేదనని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో కేసీఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం కాలయాపన చేయడం వలన 317 జీవో బాధితులు ఎంతోమంది మరణించారని ఆయన అన్నారు.317 జీవో బాధితుల మరణాలను ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# గౌడ కులస్తులకు తాటి,ఈత ఉత్పత్తులతో లాభం

**-మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్**



**అక్షర విజేత నర్సంపేట/** గౌడ కులస్తులకు తాటి, ఈత ఉత్పత్తులతో లాభాలు గడించేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో గల ఫామ్ ప్రోడక్ట్ యూనిట్ ను గౌడ సంఘాల సభ్యులతో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటి, ఈత ఆకులు, కొమ్మలతో ఇంటిలో ఉపయోగించే వస్తువులు, పిల్లల ఆట బొమ్మలు రంగు, రంగులతో తయారు చేయడం జరిగిందన్నారు. ఆబకారి, బీసీ సంక్షేమ శాఖ ల ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ మొదట పైలట్ ప్రాజెక్ట్ గా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇదే మాదిరిగా ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని చెప్పి ఆరు నెలలైన ఆచరణ లోకి తీసురాలేదని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్కతా లో మాదిరిగా తాటి పండ్లను సాదారణ మార్కెట్ లలో అమ్మకాలు చేపట్టాలన్నారు. తాటి పండ్ల గుజ్జు (జిగురు ) తో స్వీట్ తయారు చేయాలని, అలాంటి శిక్షణ గౌడ కులస్తులకు ఇవ్వాలని సూచించారు. 7 కోట్ల నిధులు కేటాయించి పనులు పూర్తయినా నందనం లోని నీరా ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించి వినియోగం లోకి తీసురావాలన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత ఉత్పత్తులతో వస్తువుల తయారీ కోసం శిక్షణ ఇచ్చి, ప్రతి జిల్లా కేంద్రం లో ఫామ్ ప్రొడక్ట్స్ తో పాటు, నీరా కేంద్రాలను ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు ఉపాధి కల్పించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సినీ నటి, నిర్మాత, దర్శకురాలు బత్తిని కీర్తిలత గౌడ్, ములుగు జిల్లా సాధన సమితి చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్, గౌడ సంఘం నాయకులు గట్టు రమేష్ గౌడ్, పట్టాపురం ఏకాంతం గౌడ్, జనగాం వెంకట్ గౌడ్, శ్రీపతి ప్రభాకర్ గౌడ్, శ్రీ పతి గోపి గౌడ్, నీరా సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది




**అక్షర విజేత సిద్దిపేట** బుధవారం రోజు చిన్నకోడూరు , మండలం ఓబులాపూర్ ,, గ్రామంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామం లోని నిరుపేద ముస్లిం సోదరి పెళ్లికి పార్టీ కార్యకర్తలు అందరం కలిసి 50 కేజీలు బియ్యం వారికి సాయం చేయడం జరిగింది.

అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ ఉపాధ్యక్షులు గౌరిమిళ్ళ మహేష్ యాదవ్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి యూసుఫ్ ప్రధాన కార్యదర్శి పేర్ల భూమయ్య భూత్ ఇంచార్జ భాజ వేణి శ్రీనివాస్ గౌడ్ మాజీ అధ్యక్షుడు చెవుల రాజు యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లెంకలపల్లి భాస్కర్ యాదవ్ గౌర బోయిన లింగం ముదిరాజ్ గైని వాసు గౌడ్ ఎండి షాదుల్లా చెవుల పాలరాజు ముచ్చర్ల గోపచారి ఎండి బాబుయ బసవరాజు తిరుపతి కట్కూరి రమేష్ బెక్కం లింగం కట్కూరి నరసయ్య ముచ్చర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తన్విదర్ సింగ్ మాటలకు వ్యతిరేకంగా బిజెపి స్టేట్ ఆఫీస్ ముట్టడి



**అక్షర విజేత సిద్దిపేట** ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం రోజు రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మరి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆధ్వర్యంలో బీజేపీ స్టేట్ ఆఫీస్ ముట్టడించడం జరింగింది. మరియు పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్ సి సెల్ మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి మరియు మల్కాజ్గిరి ఎస్ సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ మరియు రాష్ట్ర జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పాల్గొనడం జరిగింది.....

# ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్ లకు దరఖాస్తుల ఆహ్వానం

**-కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్ లకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు నేరుగా సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ నఖల్ కాపీలతో హాజరు కావలసిందిగా ఆయన తెలిపారు. వివిధ విభాగాల్లో (57) సీనియర్ రెసిడెంట్స్ పోస్టులకు సంబంధించి https://gmcvikarabad.org / వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. పైన తెలిపిన ఉద్యోగాలకు గౌరవ వేతనం కింద చెల్లించబడుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**- రాయపోల్ ఎస్ఐ రఘుపతి**



**అక్షర విజేత, రాయపోల్ :** యువతీయువకులు మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని రాయపోల్ ఎస్ఐ రఘుపతి సూచించారు. బుధవారం అనాజీపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్పై అవగాహన కల్పించారు. తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాల జోలికి వెళ్తే నిండు జీవితాలను కోల్పోతారని హెచ్చరించారు. పిల్లల్ని చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు కలిగి ఉన్నట్లు లేదా వాడుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.మన చౌదరి



అక్షర విజేత సిద్దిపేట బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితా తయారీపై చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జిల్లాలోని 491 గ్రామపంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందని అన్నారు.

చివరి ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా సమర్థవంతంగా తయారు చేసేందుకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రాజకీయ పార్టీలు పరిశీలించి ఈనెల 21వ తేదీ వరకు సలహాలు, సూచనలు గ్రామపంచాయతీ సెక్రటరీలకు గాని, ఎంపీడీవో కార్యాలయంలో అని అందించాలని కోరారు. మండల స్థాయిలో కూడా రేపు పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో మండల స్థాయిలో సమావేశం నిర్వహించి వివరించడం జరుగుతుందని అన్నారు.

స్వీకరించిన సూచనలు, సలహాలను పరిశీలించి ఈనెల 28వ తేదీన చివరి ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిద్దిపేట రూరల్ మండలం నుండి నారాయణరావుపేట మండలంలోకి మారిన 15 గ్రామపంచాయతీలు మరియు 8 పునరావాస కాలనీల గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుండి సవరణ రాగానే వాటికి కూడా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒక కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఉండేలా చూడాలని, 500 మంది ఓటర్లకు మించకుండా ఒక పోలింగ్ బూత్ లో ఓటర్లు ఉండేలా చూడాలని, కులగనన నిర్వహించి రిజర్వేషన్లను గుర్తించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్, జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవి, జెడ్పి సీఈవో రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా జాబితా తయారీకై రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సహకారాన్ని అందించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి ఓటర్ల ముసాయిదా జాబితా తయారికై రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కోరారు.

బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) ఓటర్ల ముసాయిదా జాబితా పై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపాలాన్నారు. గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 13వ తేదీన ప్రచురించడం జరిగిందని, ఓటర్ ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు, అదే విధంగా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ నెల 19వ తేదీన (గురువారం) జరిగే మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో తమ అభ్యంతరాలు, సూచనలు అందజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 26న అభ్యంతరాలు, సూచనలను పరిగణలోనికి తీసుకొని, 28న చివరి ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాలలో నివసించని వారి పేర్లు, వివాహం చేసుకొని వెళ్ళిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని పార్టీల ప్రతినిధులు కోరడం జరిగినది. అందుకు అదనపు కలెక్టర్ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, మీరు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని చివరి ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డీపీఓ సంధ్యారాణి, వివిధ రాజకీయ ప్రతినిధులు మహిపాల్, ప్రసాద్, రాజేందర్ రెడ్డి, మల్లేశం, రాజేందర్ లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్...

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్చం తో స్వాగతం...**

అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి: మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామ శివారులో గల మదనానంద సరస్వతి స్వామి చాతుర్మసా దీక్ష సందర్బంగా ఆశ్రమంలో పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రత్యేక పూజల్లో స్పీకర్ అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు,నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



భక్తులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని చూసి బిజెపి భయపడుతుంది



అక్షర విజేత సిద్దిపేట బిజెపి శివసేన నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి రాహుల్ గాంధీని విమర్శిస్తే మీ నాలుక కోసేస్తాం. కేంద్రమంత్రి రవణీత్ బిట్టు బిజెపి నేత తర్వీందర్ సింగ్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ బేషరత్తుగా క్షమాపణ చెప్పాలి. రాహుల్ గాంధీ పై వాఖ్యలు చేసిన వారి ఫ్లెక్సీ దహనం.

రోజురోజుకు దేశంలో రాహుల్ గాంధీ పై వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిజెపి శివసేన పార్టీ నాయకులు కేంద్ర మంత్రులు ఎమ్మెల్యేలు విషం చిమ్మేలా వ్యాఖ్యలు చేస్తున్నారని రాహుల్ గాంధీని చూస్తే వారికి భయమేస్తుందని అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేటలో ముస్తాబాద్ చౌరస్తాలో రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కేంద్రమంత్రి రవణీత్ బిట్టు బిజెపి నేత తర్వీందర్ సింగ్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఫ్లెక్సీ ని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ని విమర్శించే ముందు బిజెపి శివసేన పార్టీల నాయకులు కేంద్ర మంత్రులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిపై అవమానించేలా మాట్లాడడం బిజెపి సంస్కారహీనం బయటపడింది అన్నారు. మరోసారి మా నాయకుడు రాహుల్ గాంధీని విమర్శిస్తే నాలుక కోసిస్తామని హెచ్చరించారు. తల్లి భార్యను మోసం చేసిన మోడీ గొప్ప వ్యక్తిగా బిజెపి నాయకులు నమ్ముతున్నారని కుటుంబాన్ని మోసం చేసిన మోడీ దేశాన్ని 10 సంవత్సరాలకు పైగా మోసం చేస్తున్నాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీ పై దృష్టి పెట్టకుండా దేశంలో నెలకొన్న సమస్యలు ఉద్యోగాల కల్పన స్త్రీలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి రక్షణ లేకుండా చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తుందని అన్నారు. కేంద్రమంత్రి రవణీత్ బిట్టు బిజెపి నేత తర్వీందర్ సింగ్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకుడు పై మరోసారి వ్యాఖ్యలు చేస్తే బిజెపిని అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట మహేందర్ . బుచ్చిరెడ్డి.గ్యాదారిమధు.రియజ్.కలిమోద్దీన్.గాయస్.మంద పండు. వహీద్ ఖాన్ రాషెద్.అజ్మత్.అంజిరెడ్డి. షాబొద్దీం. జానారెడ్డి.ప్రవీణ్. బాబా.మంద వనజ.కవిత. శారదా. మధు. రేష్మ.భవాని.సుమ. లత.చాంద్ పాషా. నవాజ్ చోటాస్మత్ తదితరులు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుడి దీవెనలతో విఘ్నాలు తొలగి శుభాలు జరగాలి

**-14వ వార్డులో నిమజ్జన పూజలు నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పంతంగి దశరథ**

**-స్వామివారి లడ్డును దశరథ రేణుక దంపతులకు అందజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి వినాయకుడి దీవెనలతో ప్రజలకు ఉన్న విఘ్నాలు తొలగి శుభాలు జరగాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పంతంగి దశరథ అన్నారు. జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణేష్ విగ్రహ నిమజ్జనోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. గత తొమ్మిది రోజులుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ఉత్సవ కమిటీని అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ ఉత్సవ కమిటీ చేతుల మీదుగా నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును పంతంగి దశరథకు అందజేశారు. అంతకు ముందు వార్డులో నిర్వహించిన పూజ



కార్యక్రమంలో 20 కిలోల లడ్డును ప్రజలకు ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంతంగి రేణుక, మహేష్, మనోజ్, విక్రమ్, సంతోష్, వినోద్, లచ్చయ్య,, బ్రహ్మం, దేగల శ్రీను తదితరులు ఉన్నారు.

## వామ్ సభ్యులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం

**-హైదరాబాద్ లోటస్ ట్రావెల్స్ తో నష్టపోయిన బాధితులకు న్యాయం చేస్తాం**

**-ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి అబుదాబిలో జరిగిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్ 2024 కు వచ్చేందుకు లోటస్ ట్రావెల్స్ ద్వారా టికెట్లు బుక్ చేసుకొని వీసాలు రాకపోవడంతో చాలామంది ఆర్యవైశ్యులు నష్టపోయారని వారికి అండగా ఉండి న్యాయం చేస్తామని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ అన్నారు. లోటస్ ట్రావెల్స్ చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని బాధిత సభ్యులకు అండగా ఉంటామన్నారు. లోటస్ ట్రావెల్స్ ద్వారా నష్ట పోయిన వామ్ సభ్యులకు వామ్ సంస్థ డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. అబుదాబిలో జరిగిన గ్లోబల్ కన్వెన్షన్ విజయవంతంగా ముగిసినప్పటికీ కొందరు సభ్యులు లోటస్ ట్రావెల్స్ చర్యతో రాలేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. బాధిత వామ్ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ త్వరితగతిన వామ్ సంస్థ టూర్ ప్యాకేజ్ డబ్బుకు బాధ్యత తీసుకొని వామ్ చేల్లిస్తుందని తెలిపారు.



## కోవలెంట్ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతో నర్సాపూర్ సంగారెడ్డి రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

**-భారీ యంత్రం నిలపడంతో రెండు గంటల పాటు రాకపోకలకు అంతరాయం**

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా పరిశ్రమకు చెందిన భారీ మెషినరీ తెచ్చి రోడ్డు పై అడ్డంగా పెట్టడంతో రాకపోకలు 2 గంటల పాటు నిలిచి పోయాయి. అనేక మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కిలోమీటర్ల దూరం మేర నక్కవాగు వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యి వాహనాలు ఎక్కడి వి అక్కడే నిలిచి పోయాయి. ఉదయం అందరు తమ తమ పనుల మీద జిల్లా కేంద్రానికి వెళ్లే వారు, ఆసుపత్రులకి వెళ్లే వారు విద్యార్థులు ఉదయం 10 గంటల 30 నిముషాల నుండి 12 గంటల 30 నిముషాల పైనే ఎర్రటి ఎండలో వేచి చెయ్యాల్సి వచ్చింది. దీని వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు అనేక అవస్థలు పడ్డారు. పరిశ్రమ యాజమాన్యం మాత్రం తమ పని తాము మెల్లిగా చేసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని పలువురు ప్రయాణికులు విమర్శించారు. ఇలాంటి భారీ నుండి అతి భారీ మెషినరీ ని తలించే తప్పుడు పనులు ప్రత్యన్మయ ఏర్పాట్ల చేసిన తర్వాతనె అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వం పై ప్రజలు రుసరులు ఆడారు. మంగళ వారం నాడు ఆర్టిసి



బస్సుకు ఆటో అడ్డం వచ్చిందని ఇద్దరు డ్రైవర్లు గొడవ పడితే వచ్చి పోలీస్ స్టేషకి తీసుకపోయి ఒక ఆటో డ్రైవర్ ఆత్మహత్య యత్నానికి కారకులైన పోలీసులు రెండు గంటలు ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగించిన అక్కడికి ఏ పోలీసు అధికారి రాక పోవడం విశేషం.

## అంగన్వాడి సెంటర్ పిల్లల చెప్పిన పద్యాలకు ముగ్ధుడైన కలెక్టర్ రాహుల్ రాజ్...

**-ఉత్తమ బోధనకు అంగన్వాడి సెంటర్ టీచర్ ను సన్మానించిన కలెక్టర్...**



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో పాఠశాల అంగన్వాడి సెంటర్ పరిశీలించి సంతృప్తి చెందిన కలెక్టర్ రాహుల్ రాజ్ నాణ్యమైన పోషకాహారం ఉత్తమ విద్యా బోధన క్రమశిక్షణకు ప్రతిరూపాలు మెదక్ జిల్లా అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ పరిశీలించిన అనంతరం గ్రామ పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అంగనవాడి పిల్లల సామర్థ్యాలు స్వయంగా పరిశీలించడం జరిగిందని ఉత్తమ విద్యాబోధన అందించిన అంగన్వాడి టీచర్ ను ఆయాను సన్మానించి అభినందించడం జరిగిందని చెప్పారు.,అంగన్‌వాడీలో చదువుకునే పిల్లలకు అత్యుత్తమ బోధనతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో పరిటిస్తూ గ్రామాల సచ్చతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు దృష్టి సారించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలశక్తి కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

## స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాలశక్తి కార్యక్రమం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాలశక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 6 నుండి 12 తరగతుల విద్యార్థులకు ఆరోగ్యం, ఆర్థిక అక్షరాస్యత, క్షేత్ర పర్యటన అనుభవాలు, నైపుణ్య అభివృద్ధి, సాధికారత వంటి అంశాలపై అవగాహన కల్పించడం బాలశక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రజా పాలన దినోత్సవం రోజున రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యచే కార్యక్రమ పోస్టర్ల ను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు వివిధ విభాగాలలో నైపుణ్యాలను, నిత్యజీవితంలోని రోజువారి కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు ఈనెల 20వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 52 విద్యాసంస్థల్లో బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. విద్యార్థులకు బ్యాంకింగ్ విభాగంలో అందించు వివిధ రకాల సేవలు, సైబర్ నేరాల పట్ల అవగాహన, గ్రామ, మండల స్థాయిలో పౌర సేవలకు సంబంధించి అంశాలను వివరించడం, జిల్లా కార్యాలయాల సందర్శన, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, న్యాయస్థానం, గ్రామపంచాయతీ, మండల కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మీసేవ, అంగన్వాడీ కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, ప్రాజెక్టులు, వ్యవసాయ పరిశోధన క్షేత్రాలకు విద్యార్థులను క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లి 20 మంది బృందం చొప్పున పలు సేవల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పరచడం ద్వారా విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యాధులు, వాటి నియంత్రణ, ఒత్తిడిని జయించుట, స్వీయ రక్షణ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలల పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామీణ మండల స్థాయి అధికారులు, ఎన్జీవోలు, ఆశా కార్యకర్తలు, మహిళా స్వయం సంఘాలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. జిల్లా విద్య, వైద్య ఆరోగ్య, పరిశ్రమలు, లీడ్ బ్యాంకు మేనేజర్, గ్రామీణ అభివృద్ధి, ఆశా కార్యకర్తలు, ఎన్జీవోలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఈఓ రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ రాజేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 21వరకు అభ్యంతరాల స్వీకరణ

**-మండలస్థాఘ సమావేశాలకు రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించాలి..**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై ఈనెల 21 వరకు అభ్యంతరాలు ఆక్షేపణం ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని జిల్లా ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోనే కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానిక గ్రామపంచాయతీ మండల అభివృద్ధి కార్యాలయంలో జాబితా ప్రదర్శించడం జరిగిందని అట్టి జాబితా పై అభ్యంతరాలు ఆక్షేపణలు ఉంటే ఈనెల 21లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు పార్టీ అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 26 లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు తుది ఫోటో ఎలక్ట్రాన్ జాబితాను ఈనెల 28న ఆయా గ్రామపంచాయతీ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు ప్రస్తుత జాబితా సాఫ్ట్ గా పైన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని తెలిపారు. 18న జిల్లాస్థాయి 19న మండల స్థాయిలో జరిగే సమావేశాలకు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను తప్పక పిలవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితా సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగింపు, అడ్రస్ చెంజ్ ఆన్లైన్లో వచ్చిన ఫామ్స్ ని విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరిచేయాలని తెలిపారు. ఈరోజు వరకు 10,02,282 ఓటర్లకు గాను, 9 ,14, 259 ఓటులను పరిశీలించడం జరిగిందని 91.2% ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగిందని దీనిలో 2 0 0 1 వివిధ ప్రాంతాలకు మార్పులకు, 46 0 8 మంది ఓటర్లు చనిపోయినట్లుగా గుర్తించడం జరిగిందని, 15 39 జాబితాలో ఫోటోలు సరిగా లేకుండా(బ్లర్)ఉన్నవి, 827 ఓట్లు డబల్ ఓట్స్ గా గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జాబితాలో ఫోటో అడ్రస్ వివరాలు క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు, అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వీటిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి ,ఎలక్షన్ సూపర్నెంట్ శ్రీనివాసరాజు, డి సెక్షన్ సూపర్డెంట్ పద్మారావు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం శ్రీనివాస్ ,బిజెపి పార్టీ నుండిఆబీద్, సిపిఎం పార్టీ నుండి కోటా గోపి, బిఆర్ఎస్ పార్టీ నుండి సత్యనారాయణ ,బీఎస్పీ పార్టీ నుండి స్టాలిన్ ,న్యుడెమోక్రసీ డేవిడ్ కుమార్, ప్రజావాణి పార్టీ నుండి లింగిరి వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటు, కార్పోరేట్ శక్తులకు అప్పగించోద్దంటూ కలెక్టరేట్ ముందు ధర్నా

**- భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ ప్రైవేట్ కంపెనీలకు అప్పగించోద్దంటూ ప్రభుత్వమే సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలని 11 స్కీములను మెరుగుపరచాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర పిలుపులో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను నిర్వహించారు. కలెఉద్దేక్తతో స్పందించి ధర్నా వద్దకు రాకపోవడంతో పెద్ద ఎత్తున ఉద్రిక్తత తో కూడిన నినాదాలు చేసి ఏవో వచ్చేవరకు ధర్నాను కొనసాగించారు. పదిమంది ప్రతినిధులకు కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడానికి పోలీసులు అనుమతిని ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికుల ధర్నా వద్దకే అధికారులు రావాలని స్లొగన్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ( ఐఎఫ్ టి యు)రాష్ట్ర అధ్యక్షులు గంట నాగయ్య , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నేమ్మాది వెంకటేశ్వర్లు, బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్క సోమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చెందే స్కీములను ప్రైవేటు, కార్పోరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో కార్మికులకు పెన్షన్లు, వారి పిల్లలకు స్కాలర్షిప్లు, సొంత గృహ వసతి వంటి స్కీముల అమలు చేస్తుంటే తెలంగాణలో మాత్రం కార్మిక సంఘాలకు అడ్వైజర్ కమిటీలో ప్రాతినిధ్యం ఇవ్వకుండా విచ్చలవిడిగా అధికారులు సొంత నిర్ణయాలు చేస్తూ కోట్లాది రూపాయలను దుబారా ఖర్చు చేస్తున్నారు. కానీ ఇతర రాష్ట్రాల వలె సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అంటే వారికి లాభాలు కట్టబెట్టే చర్యలకు పూనుకోవడమేనని అన్నారు. కార్మికులకు పెండింగ్ క్లైమ్ లకు నిధులను విడుదల చేయడంలో అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తూ ప్రైవేటు వారికి అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రమాదం మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రసూతి, వివాహ కానుకలకు లక్ష రూపాయలు పెంచాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ, ఏసీఎల్, డి సి ఎల్, జూనియర్, అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని, పెన్షన్, స్కాలర్షిప్లు, గృహ వసతి, అడ్డాల వద్ద సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ పథకాలను ప్రభుత్వమే కార్మికులకు నేరుగా బోర్డు ద్వారా అందించాలని, సంక్షేమ బోర్డును కాపాడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అనంతుల మల్లయ్య గౌడ్ అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సి ఐ టి యు) జిల్లా నాయకులు మాగి లింగయ్య, చిక్కుల ఉపేందర్, శీలం వేణు, వెంకన్న, మంజుల, పద్మ, జహంగీర్, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం( ఐ ఎఫ్ టి యు) జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, రామ్ నరసయ్య, గడ్డం ఉపేందర్, మరికంటి ఉపేందర్, బరపాటి శ్రీను, కుమార్, గడ్డం సైదులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లాలో 400 గ్రామపంచాయతీలు, 3368 వార్డులు ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 08, 2024 ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4లక్షల 40 వేల 997 మంది ఓటర్లుగా ఉన్నారని, అందులో మహిళ ఓటర్లు 2 లక్షల 30 వేల 836, కాగా పురుష ఓటర్లు 2 లక్షల 10 వేల 146 మంది ఉన్నారని వివరించారు. 650 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, మరణించిన, చిరునామా మారిన, ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో ఓటు హక్కు కలిగి ఉన్న ఫామ్-6, 8 ద్వారా సరి చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పై అభ్యంతరాల ఉంటే ఈనెల 21 వరకు సంబంధిత ఎంపీడీవో కార్యాలయాలలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తుది ఓటరు జాబితా ఈ నెల 26న ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.



ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,భైంసా ఎంపీవో మహమ్మద్ మౌజామ్ హుస్సేన్. బిజెపి నాయకులు కె. అంజు కుమార్ రెడ్డి, కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, టీడీపీ నాయకులు రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హైదర్, బీఎస్పీ నాయకులు జగన్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు పరికిపండ్ల స్వదేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించండి

**-గ్రామ అభివృద్ధి నా లక్ష్యం**

**-ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం...**

**-మహమ్మద్ నగర్ యువ నాయకుడు శేరి గొల్ల రవికుమార్ యాదవ్...**



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా కౌడిపల్లి ఆదరిస్తే ఒక బంధువుగా మీ ఆపదలో ఆదరించే ఆప్తుడు నవ్వుతా అంటున్నాడు యువ నాయకుడు శేరిగొల్ల రవికుమార్ యాదవ్ ఎన్నికల్లో ఆదరించి మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా భావించి నన్ను సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నా.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనను ఎన్నుకొని సర్పంచ్ గా గెలిపిస్తే తన వంతు సహాయ సహకారాలు అందించడమే కాకుండా గ్రామ అభివృద్ధికి సేవ చేస్తూ, ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన శేరిగొల్ల రవి కుమార్ యాదవ్ ఆశిస్తున్నాడు. ప్రస్తుతం గ్రామంలో ఇలాంటి సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నప్పటికీ తక్షణమే తన దృష్టికి రాగానే ప్రతి సమస్య పరిష్కరిస్తూ ప్రజలకు గ్రామానికి అండగా నిలుస్తున్నాడు.రాజకీయాలకు,కులాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందిస్తూ కుటుంబ యజమానిగా అందరి సమస్యలు పరిష్కరిస్తు ప్రజల ఆదరణ పొందుతున్నాడు ఆ యువ నాయకుడు రవికుమార్ యాదవ్.

**యువత వైపు ప్రజల చూపు:**
ఎన్నికల్లో యువత సర్పంచ్గా గెలుపొందితే గ్రామానికి అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తూ తీర్చి దిద్దుతాడన్న లక్ష్యంతో ప్రజలంతా ఆయా గ్రామాల్లో యువతకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తుంది. గత పాలకుల హయాంలో గ్రామాలు రాజకీయమయంగా తయారయ్యాయని కనీసం ఈసారైనా కొత్త సర్పంచులతోపాటు యువ సర్పంచులను ఎన్నుకుంటే బాగుపడతాయి అన్న ఆలోచనతో ఓటర్లు యువత వైపు ఆశ చూపుతున్నట్లు కనిపిస్తుంది.
సేవ చేయాలని ఉంది: చేరిగొల్ల రవికుమార్ యాదవ్: మహమ్మద్ నగర్: ఈసారి ఎన్నికల్లో నన్ను సర్పంచ్గా గెలిపిస్తే మీ బిడ్డగా ఆశీర్వదిస్తే కులాలకు అతీతంగా పనిచేసే అభివృద్ధి చేస్తా. గెలిపించండి సేవ చేసే భాగ్యం కల్పించండి అంటూ గ్రామంలో అనేక అభివృద్ధి పనులకు తానే స్వయంగా సొంత డబ్బులు ఖర్చు చేస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నాడు

**కులాలకు అతీతంగా విరాళం:**
గ్రామంలో కులాలకు అతీతంగా ఎవరికి ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు చేస్తూ. ఎవరు మృతి చెందిన బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేస్తూ ఆదుకుంటున్నాడు.

**ఎన్నికలకు ముందే వెనుకాడని ఖర్చులు:**
గ్రామానికి వీధిలైట్ల కోసం రూ.1.50 లక్షలు, ఇనుప స్తంభాలకోసంరూ.8000, సిమెంటు పైపుల కోసం రూ.15000, కన్నారంపాఠశాల మరమ్మత్తులకు రూ.10000, సీజనల్ వ్యాధుల దృశ్య గడ్డి మందు దోమల మందు కోసం రూ.5000, గ్రామంలో వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణం మట్టి పనులు ఇతర పనులు డోర్లు టైల్స్ కోసం రూ.1.35 లక్షలు, మొరిపై సిమెంటు మెటీరియల్ కోసం రూ.10000, పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత 10/10 సాధించిన పేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ వారు కోరుకున్న కళాశాలలో ఉచితంగా ఫీజులు చెల్లించి చదివించటం, గ్రామంలో 20 మృతుల బాధితులకు 5000 చొప్పున సహాయం అందించటం తో పాటు పలు సేవా కార్యక్రమాల్లో ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నాడు యువ నాయకుడు శేరిగొల్ల రవికుమార్ యాదవ్.

# గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



**అక్షర విజేత జహీరాబాద్ ఝరాసంగం** ఝరాసంగం మండలంలోని కుప్పానగర్, మచునూర్ గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి కలిసి పర్యటించి ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల పత్తి మరియు కంది పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పత్తి ముంపుకి గురైన పంట త్వరగా కోలుకోవడానికి ఏకారకు 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలి అని తెలిపారు.
ఎరువులు వేయడం సాధ్యం కాకపోతే 19-19-19 లేదా మల్టీ-కె 10 గ్రా. లీటర్ నీటిలో కలిపి మొక్కలపై పిచికారీ చేసుకొవాలి అని తెలిపారు.
నేల ద్వారా వ్యాప్తి చెందే వేరు కుళ్ళు (ఎండు తెగులు) నివారించుటకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మొక్క మొదల్లో నాజిల్ ద్వారా పోసుకోవాలి అని తెలిపారు.
వర్షాలకు ఆకులు ఈనెల వెంట నల్లటి మచ్చలు ఏర్పడి క్రమంగా అవి రాలిపోతాయి. ఈ బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు కొరకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా. ం 0.1 గ్రా స్ట్రెప్టో సైక్లిన్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి అని తెలిపారు.
కంది కందిలో అధిక వర్షాలకు ఫైటోప్తారా ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మొక్క మొదల్లో నాజిల్ ద్వారా పోసుకోవాలి అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరప్రసాద్, రమేష్ మరియు స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్ కుమార్, బి.టి. యం చరణ్ రెట్కతులు వీరన్న, శివ కుమార్, యేసప్ప తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**-గురుకుల బడిని... సమస్యల ఒడి.. నుండి అద్భుతమైన బడి దిశవైపు పోరాటం**

**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:**అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా గిరిజన గురుకుల ఉపాధ్యాయ సంఘం జేఏసీ మరియు యుటిఎఫ్ ల ఆదేశాల మేరకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గురుకులాల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారం కోరుతూ గురుకుల జేఏసీ ( వివిధ గురుకుల సంఘాలు,%ఖుఖీ%) ఆధ్వర్యంలో శ్రీ మామిడి నారాయణ గారి నాయకత్వం లో తలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా 18 ,19 తేదీల్లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. మరియు రాబోవు రోజుల్లో 22, 23 తేదీల్లో స్థానిక ఎమ్మెల్యేలు మరియు జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాల సమర్పణ. 28వ తేది తలపెట్టిన మహ ధర్నా కు సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో గురుకుల ఉపాధ్యాయ మిత్రులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో రాష్ట్ర సంఘ సీనియర్ నాయకులు మారుతి శర్మ, అనిల్ కామ్డే,గోవర్ధన్, వెంకటేశ్వర్లు, శంకర్ , ఉపాధ్యాయులు సురేష్, విశ్వనాథ్, దేవేందర్, వెంకటస్వామి, యోగేష్ దీక్షిత్, పనింద్ర గౌడ్, ఓదెన్న రాజు, విజయ్ చౌహన్,అనురాధ, సుజాత, నర్మదా, జమున సురేఖ, అతిథి ఉపాధ్యాయులు సైతం జహీద్ ,సతీష్ ,మురళి రాజశేఖర్ రెడ్డి లు మద్దతు తెలపడంజరిగింది,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## చింతచెట్టు తండ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విరాళం

**-పిఎసిఎస్ సభ్యులు జాలే నర్సింహారెడ్డి**



**అక్షరవిజేత, దేవరకొండ:** దేవరకొండ నియోజక వర్గం లోని చింతచెట్టు తండా గ్రామ పంచాయతీలో శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 5,60,116 ఐదు లక్షల అరవై వేల నూట పదహారు రూపాయలు విరాళంగా ఇచ్చిన చిత్రియాల ప్రియతమ నాయకులు జాలే నరసింహారెడ్డి పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ అనంతరం వారి కుటుంబ సభ్యులు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని గ్రామ ప్రజలు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో చింత చెట్టు తండా గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్ సాయికుమార్



**అక్షరవిజేత,గాంధారి:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కారించుకొని గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జాతీయ జెండా ఆవిష్కరించినా గాంధారి సొసైటీ చైర్మన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మరియు ఐడీసీఎంఎస్ డైరెక్టర్ పెద్దబూరి సాయికుమార్ ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ సంఘంలో రుణమాఫీ కోరకు 1017 మంది 5,71,66,162 రూపాయిలా రైతుల జాబితాను ప్రభుత్వానికి పంపడం జరిగింది ఇంధులో మాఫీ వచ్చిన వారు మూడు విడతలలో కలిపి 476 మంది సభ్యులకు 2,78,69,154 రూపాయలు సంఘానికి మాఫీ వచ్చింది. మాఫి వచ్చిన వారికి తిరిగి 386 సభ్యులకు 3,41,09,500 రూపాయిలు పంట రుణాలను చెల్లించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఉదల్ , సొసైటీ డైరెక్టర్లు ధొల్లు సాయిలు, గాండ్ల లక్ష్మణ్,రొడ్డ అశోక్ రెడ్డి, గొల్ల హర్జయ్య,గోవింద్ ,గణపతి,ఆర్ల శివాజీ,గాంధారి తాజా మాజీ సర్పంచ్ మమ్మాయ్ సంజీవ్ యాదవ్,సొసైటీ కార్యదర్శి గాండ్ల సాయిలు మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత



**అక్షర విజేత సిద్దిపేట** స్వచ్ఛత హీ సేవ లో భాగంగా నేడు సిద్దిపేటలోని ఇందిరమ్మ కాలనీ 16 వార్డులో ట్రాన్స్ జెండర్స్ తో మరియు వార్డు ప్రజలతో సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత మొదటగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చెపించటం జరిగింది. అనంతరం వార్డు పరిసరాలలో ఉన్నటువంటి చెత్తను బహిరంగంగా పడి వేయకూడదు అని అలా చేస్తే జరిమానా విధించబడును అని తెలిపారు.. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. అలాగే వార్డులోని పలు సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా చూస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ట్రాన్స్ జెండర్ సభ్యులకు అధ్యక్షురాలు సునీత మరియు సభ్యులు ఇందులో పాల్గొని పట్టణ పరిశుభ్రతకు మేమందరం పాటుపడతామని స్వచ్ఛత హి సేవలో భాగంగా మేము కూడా ప్రాధాన్యత ఇస్తామని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 5 మందికి రూ.9,000/- వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 05, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ? 9,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి : భాగం రాకేష్



అక్షర విజేత బోనకల్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని, భాగం ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ అన్నారు. చింతకాని మండలం, చిన్న మండవ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం బెల్టులు, టైలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 9.5 గ్రేడ్ పాయింట్స్ సాధించిన ప్రతి విద్యార్థికి 10 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ప్రత్యేక తరగతులలో అందించే అల్పాహారానికి ఆర్థిక చేయూతని ఇస్తామన్నారు. ఇదే పాఠశాల నుండి మండల స్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిస్తే మరో 10 వేలు ప్రోత్సాహక నగదు విద్యార్థులకు అందజేస్తామన్నారు.

విద్యపై మక్కువతో రాణించే విద్యార్థులకు భాగం ఫౌండేషన్ చేయూతనిస్తుందని, పేర్కొన్నారు.

## 15 కోట్లతో అమీన్పూర్ నుండి వాణి నగర్ రహదారి నిర్మాణ పనులు

**-అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**



అక్షర విజేత పటాన్చెరు 15 కోట్ల రూపాయల నిధులతో అమీన్పూర్ నుండి వాణి నగర్ వరకు నూతన రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయితే.. అమీన్పూర్ నుండి వాణి నగర్ మీదుగా ఆర్టీసీ కాలనీ, పిజిఆర్ కాలనీ, మాధవపూర్ హిల్స్ తదితర కాలనీలకు నేరుగా రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు శేఖర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వాముల, ఆంజనేయ స్వామి, కమిటీ వారి కోరిక మేరకు, బోర్ వేయించడం జరిగింది.

**-బోరు ధాత, వడ్ల గోవర్ధన్ చారి ,గురుస్వామి.**



అక్షర విజేత/మహబూబ్నగర్. మహబూబ్నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కేంద్రంలో లాల్కోట గ్రామం ఎందు జరుగుచున్నటువంటి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆంజనేయ స్వామి,అయ్యప్ప స్వామి దేవాలయమునకు మంచినీటి బోరు వేయించిన ధాత వడ్ల గోవర్ధన్ చారి, తండ్రి గురుస్వామి దంపతులకు ఆలయం కమిటీ ఆధ్వర్యంలో చిరు సన్మానము చేయడము జరిగినది. ప్రతి సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు దీక్షలో ఉన్నప్పుడు నీటి సమస్య విపరీతముగా ఉండేది అలాగే బ్రహ్మోత్సవాలలో దేవాలయంలో ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరా జరుగుచుండెను, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరము అయ్యప్ప స్వాములు గ్రామ పెద్దలు అడిగిన వెంబడే కాదనకుండా గురుస్వామి వడ్ల గోవర్ధన్ చారి గురుస్వామి కి అయ్యప్ప స్వాముల తరఫున గ్రామ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,అలాగే ఈరోజు దేవాలయంలో అన్నదానం నిర్వహిస్తున్నటువంటి కురువ సంఘం వాళ్లకు కూడా ప్రత్యేక ధన్యవాదములు, ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ద్వారా తెలియజేయడమైనది.

## విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దు. బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు. తాత్కాలిక ఆనందం కొరకు నిండు జీవితాన్ని కోల్పోవద్దు. చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని, కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని తెలిపారు.

ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని, ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని, ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా వారిని పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని, ఎవరైన మత్తు పదార్థాలు అమ్మినా, సేవించినా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని., గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ ఆంజనేయ,ఈశ్వర, వెంకటేశ్వర, బ్రహ్మోత్సవాలు.



అక్షర విజేత/మహబూబ్నగర్ మహబూబ్నగర్ జిల్లా, చిన్న చింతకుంట మండలం, లాల్కోట గ్రామంలో, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి, శివాలయం, బ్రహ్మోత్సవాలు మంగళవారం నాడు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయం, ఈశ్వర దేవాలయం, దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, అదేవిధంగా గత 100 సంవత్సరాల నుండి ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఈ గ్రామంలోని ప్రజలు యొక్క ఆనవాయితీ, నీ బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు, ఇక్కడ రాయచూర్ నుండి భజన కార్యక్రమం నిర్వహించుటకు భజన పరులు హాజరవుతారు, అదేవిధంగా రాత్రి అగ్నిగుండ కార్యక్రమం, రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు, ఈ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం ఈ గ్రామ ప్రజల యొక్క ఆణవాయితీ, అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నుండే చివరి దశగా శివుని ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలే కాకుండా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజలు హాజరవడం విశేషం, అదేవిధంగా ఈ గ్రామంలోని ప్రతి ఆడపడుచు కూడా ఈ బ్రహ్మోత్సవాలకు హాజరవ్వడం ప్రత్యేక ఆకర్షణ, ఈ గ్రామంలో ఈ మూడు రోజులు పండగ వాతావరణం నెలకొంటూ ఉంటుంది, ఇక్కడి కార్యక్రమాలను ప్రజలు వీక్షించడానికి తరలివస్తుంటారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు, గ్రామ పెద్దలు, యువకులు, స్త్రీలు వీరందరి సహకారంతో ఇంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఇక్కడి ప్రజల యొక్క విన్నపము.

## వరద బాధితులకు అండగా నిలబడిన పాస్టర్స్



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మండలం లోని ఫాస్టర్స్ పీఎస్ఎమ్ టీం.. ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డా" పాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో ఖమ్మం లోని రామన్న పేట,దానివాయిగూడెం,దవస్లాపురం, తదితర కాలనీ లో ప్రకృతి విలయానికి వరదలో ఇండ్లు,వస్తువులు కొట్టుకుపోయి నిరాశ్రయులైన వారికి ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డా"పాల్ విశ్వనాథం ఆదేశాల తో మరిపెడ మండల పాస్టర్స్ 30 కుటుంబాలకు నిత్యావసర వస్తువుల తో కూడిన సామాగ్రీ,దుప్పట్లు, వస్త్రాలను మరిపెడ మండల ఫాస్టర్స్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో పాల్గొన్న పాస్టర్స్ పీఎస్ఎమ్,టీమ్ మెంబర్స్ మరిపెడ మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ సూరబోయిన దావీదు,దేవ సహాయం,మిఖాయేల్,రాజేష్,ఉపేందర్,శాంతి అమ్మ,ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ పాఠశాలలను సందర్శించిన మండల నోడల్ అధికారి తిరుపతిరెడ్డి



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట కాంప్లెక్స్ పరిధిలోని చిన్నారేపల్లి, బ్రాహ్మణపల్లి ,వెలగనూరు పాఠశాలలను నిజాంసాగర్ మండలం ఎడ్యుకేషన్ నోడల్ అధికారి వై. తిరుపతిరెడ్డి పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలల్లోని బేస్ లైన్ టెస్ట్ మరియు ఎఫ్ ఏ వన్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను పరిశీలించారు. ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా విద్యాబోధన అంశాల గా పరిశీలించారు. విద్యార్థి లేక ప్రగతిని తరగతిల వారీగా పరిశీలించడం జరిగింది ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. పాఠ్య అంశాలకు అనుగుణంగా వర్క్ బుక్ లలో సాధన చేయించాలని సూచించారు. విద్యార్థులకు అక్షరాలు గుర్తుపట్టే విధంగా విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వంటకాలలో పరిశుభ్రత పాటించాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. వంట నిర్వహించే ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారేపల్లి బ్రాహ్మణపల్లి వెలగనూరు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



### -మంజీరా పరివాహ ప్రాంతాలను పరిశీలన

**అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని మంజీర పరివాహక ప్రాంతాలను, ఇసుక క్వారీలను బుధవారం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా రాత్రి సమయంలో కొంతమంది అక్రమ ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు మంజీర పరివాహక ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా ప్రభుత్వా అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుక కొనసాగకుండా మండల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, బిచ్కుంద తహసిల్దార్ సురేష్, సీఐ జగదం నరేష్,ఎస్సై మోహన్ రెడ్డి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు !!

### - శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది పుట్టినరోజు సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు .-అమ్మవారి భక్తులకు అన్నదానం చేసిన శ్రీగురుపీఠం పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ - రమాదేవి దంపతులు





**అక్షర విజేత ,శివంపేట.** ప్రపంచంలోనే ఎక్కడ లేని విదంగా, దేశంలోనే మొట్టమొదటి సారిగా మండల కేంద్రమైన శివ్వంపేటలో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అనతికాలంలోనే నిర్మితమై భక్తుల కొంగు బంగారమై, కోరిన కోరికేలను తీర్చడమే కాకుండా తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో పౌర్ణిమా పర్వదినం సందర్భంగా సోమవారం అమ్మవారి ఉపాసకులు బ్రహ్మర్శి, శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో మహామంత్ర హావనము నిర్వహించడం జరిగినది.అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బగలాముఖీ అమ్మవారికి మహాచండి హావనము.అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర ఆధ్వర్యంలో పౌర్ణమ పర్వదిన సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి హరిద్రార్చన అభిషేకం,అష్టోత్తర శతనామర్చనలు, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. శక్తిపీఠం ప్రాంగణంలో బగలాముఖీ అమ్మవారికి మహామంత్ర హావనముతో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగినది. కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి సేవలో పాల్గొన్న సూర్య కుమార్ గౌడ్ దంపతులు

పౌర్ణిమ పర్వదినం సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకున్న పెద్దగోని జిన్నారం కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం అమ్మవారి సేవలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగినది. మహామంత్ర హావనములు పాల్గొన్న ప్రముఖులుభగలాముఖి ఆలయ నిర్వహకుడు పెద్దగౌని జిన్నారం సూర్యకుమార్ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, భగలాముఖి శక్తిపీఠం స్థల దాత పబ్బ రమేష్ గుప్తా, భగలాముఖి శక్తిపీఠం భక్తులు కొడకంచి రవీ గౌడ్, దొడ్ల అశోక్, ముద్ద గళ్ళ రాజు రాజిపేట కిషన్, గొట్టిముక్కల దర్శన్. బాసంపల్లి పోచ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అమ్మవారి భక్తులకు శివకుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమంప్రతి పౌర్ణమ పర్వదినం సందర్భంగా మాదిరిగానే బుధవారం జరిగిన పౌర్ణిమ పర్వదిన మహామంత్ర హావనములో పాల్గొన్న భక్తులందరికి కీర్తిశేషులు పెద్దగోని జిన్నారం అంజమ్మ లింగయ్య గౌడ్ జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ. శ్రీగురుపీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ -రమాదేవి దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అన్నదానం చేసిన శివకుమార్ గౌడ్ దంపతులను అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవటంలో అలసత్వం వహించిన అధికారులు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** వరదల వల్ల ఇల్లు వాకిలి పైరు పంట నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో అధికారులు అలసత్వంతో సక్రమమైన దర్యాప్తు చేపట్టకుండా కంటి తూడుపు చర్యలుగా చేసినట్లు తేటతెల్లమవుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు . బుధవారం ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయం ముందు చొప్పకట్లపాలెం, కొత్తపాలెం వరద బాధితులతో నిరసన కార్యక్రమం చేపట్టి ఎమ్మార్వో మన్నే ఉషాచార శారద కు మినతలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ వరద బాధితులకు నిత్యవసర సరుకులు విషయంలో డొల్ల తనను ప్రదర్శించారు. నిజమైన బాధితులకు పంచకుండా, పంచాయతీ కార్యాలయంలో దాచటం వల్ల అవి ఎవరికి పనికి రాకుండా వ్యర్థమైపోయాయి. ,వాస్తవగా నష్టపోయిన బాధితుల గ్రామాలకు వెళ్లి ఇప్పటికైనా అధికారులు సక్రమమైన దర్యాప్తు చేసి బాధితులను ఆదుకోవాలని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ డిమాండ్ చేశారు.పంచాయతీ కార్యాలయంలో నిరుపయోగంగా ఉంచి,నిర్లక్ష్య వైఖరికి కారణమైన ఇరు గ్రామ కార్యదర్శుల పై చర్యలు తీసుకొని తక్షణమే విధుల నుంచి తప్పించాలన్నారు. కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు రత్నాకర్ మాదిగ,సగ్గుర్తి శ్యాం ప్రసాద్ మాదిగ,పల్లె కంటి సుధీర్ మాదిగ,బొక్క రమేష్ మాదిగ,పల్లె కంటి సత్యం, వడ్ల కుంటి సామేలు, ఆర కుట్ల బాబురావు ఇరు గ్రామ బాధితులు పాల్గొన్నారు

# కష్టాల్లో ఉన్నవారికి జనసేన పార్టీ అండగా ఉన్నాం

### -గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ సౌండ్ రాజు



**గోపాలపురం మండలం అక్షర విజేత,** కష్టాల్లో ఉన్నవారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ దొడ్డిగట్ల సువర్రాజ్ అన్నారు. బుధవారం మండలం సగ్గొండ గ్రామపంచాయతీ గోపవరం గ్రామంలో జనసేన అభిమానీ చాపల సుభాష్ మరణించిన కారణంగా వారికి కుటుంబానికి గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ దొడ్డి గర్ల సువర్ణ రాజ్ మండల ఉపాధ్యక్షులు పోసిన, గణపతి గంగోలు గ్రామ అధ్యక్షులు గేరా ఫణేంద్ర , చిట్యాల మల్లేశ్వరరావు, సాయి అలాగే గ్రామ ప్రధాన కార్యదర్శి జల్లిపర్తి సందీప్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి 150 కేజీల బియ్యం 5,000 రూపాయలు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు

# గుంతలు పడ్డ రోడ్డు

### -గుంతలనుపూడ్చిన కన్నమైన సంపత్



**అక్షర విజేత కొండపాక (కుకునూరు పల్లి)** కుకునూరుపల్లి నుండి బొప్పాయిపల్లి వెళ్లే రోడ్డు మార్గం వర్షాల కారణంగా చాలా గుంతలు పడడం వల్ల కుకునూరు పల్లి నుండి ఇటువైపు వెళ్లే గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది ఇట్టి సమస్యను బొప్పాయిపల్లి గ్రామానికి చెందిన కన్నమైన సంపత్ తన సొంత ఖర్చులతో ఈ రోడ్డును మొరంతో గుంతలను పూడ్చడం జరిగింది.

ఇందులో మాజీ ఎంపిటిసి తూమ్ మహేందర్, రెడ్డమైన రవీందర్, చింతల రాజు, కన్యమైన మల్లయ్య, రమేష్. బోయిని స్వామి, లక్ష్మీ నరసయ్య మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది పలువురు సంతోషం వ్యక్తం చేశారు

# విద్యుత్ షాక్ తో పాడి గేదే మృతి



**అక్షర విజేత బోనకల్:** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుడిదే నాగేశ్వరరావుకు చెందిన పాడి గేదే విద్యుత్ షాక్ తో బుధవారం మృతిచెందింది. వివరాల్లో వెళితే బ్రాహ్మణపల్లి బస్టాండ్ సెంటర్కు సమీపంలోని అరటితోటలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఏటువంటి రక్షణ లేకపోవడంతో సమీపంలో మేత మేస్తున్న పాడి గేదేకు ఒక్కసారిగా విద్యుత్ సరఫరా జరిగి పెద్ద శబ్దం సంబవించింది. పాడిగేదే అక్కడిక్కడే మృతి చెందింది. పాడిగేదే సుమారు రూ.90 వేలు విలువ చేస్తుందని నాగేశ్వరరావు కుటుంబీకులు తెలిపారు. నిత్యం పదుల సంఖ్యలో కూలీలు ఈ ట్రాన్స్ఫర్మర్ వైపుగా రాకపోకలు చేస్తుంటారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు రక్షణ వలయం ఏర్పాటు ఏటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చూడాలని బ్రాహ్మణపల్లి గ్రామస్థులు వేడుకుంటున్నారు.

# మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

### -కష్టపడి చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలి -సీఐ విద్యాసాగర్



**అక్షర విజేత కొండపాక** గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ విద్యార్థులకు సూచించారు. కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుపై మాత్రమే శ్రద్ధ పెట్టాలని ఎలాంటి డ్రగ్స్ మత్తు పదార్థాలకు లొంగిపోకూడదన్నారు కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గణనాథుని నిమజ్జన కార్యక్రమం

**-వివేకానంద వినాయక ఉత్సవ కమిటీ, అపంపల్లి.**



అక్షర విజేత/మరికల్. నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని అప్పంపల్లి గ్రామంలో ని స్వామి వివేకానంద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని 2024 సంవత్సరం మహా ప్రసాద లడ్డు ను, వేలంపాటలో పవనపుత్ర సూపర్ మార్కెట్ అధిపతులు సంజన్నగారి శ్రీకాంత్ రెడ్డి మరియు విజయ్ కుమార్ రెడ్డి అక్షరాల 77,777 /- రూపాయలకు లడ్డూ ను కైవసం చేసుకోవడం జరిగింది.

ఈ విషయమై వినాయక కమిటీ ఆధ్వర్యంలో వారికి సత్కరించారు. అదేవిధంగా వారికి వారి కుటుంబానికి గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నారు . ఈ కార్యక్రమంలో వివేకానంద వినాయక ఉత్సవ కమిటీ అపంపల్లి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు : ఎస్ ఐ శ్రీనివాస్



అక్షర విజేత కొండపాక (కుకునూరు పల్లి)

కుకునూరు పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దని మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని చదువుకొని ఎదగాలని ఎందరికో ఆదర్శంగా ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మత్తు పదార్థాలు సేవించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు పాడైపోద్ది అలాంటి వాటికి దూరంగా ఉండాలని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు .కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించారు .స్కూల్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# కుర్తి గెట్ సాయిబాబా ఆలయం వద్ద వినాయకునీ లడ్డు వేలం పాట



అక్షర విజేత పిట్లం. శ్రీ షిరిడి సాయి ద్వారకామాయి కరుణామయమ్మ ఆశ్రమం లో 11 రోజులు నిష్టగా పూజలు అందుకున్న లడ్డు ప్రసాదం సీట్లు కలిశాం ముంత వేలంపాట ఈ వేలం పాటలు వివిధ గ్రామాల భక్తులు పాల్గొని వేలం పాట వేలం పాటలో లడ్డు దక్కించుకున్న భక్తులు రాంపూర్ కుర్తి గేట్ వద్ద లక్ష్మీ రమణ స్వామి ఆశీస్సులతో పుల్కంటి పవిత్ర కృష్ణ గారు కుర్తి గ్రామం లడ్డు ప్రసాదాన్ని ?.27560/- చే దక్కించుకోవడం జరిగింది సాయిరాం వాణిశ్రీ గణేష్ కామారెడ్డి వాస్తవ్యులైనటువంటి దంపతులు కలశాన్ని ?5121/- దక్కించుకోవడం జరిగింది.

శ్రీ బైరి చిన్న లక్ష్మ గౌడ్ తండ్రి కాషా గౌడ్ గౌరారం గ్రామం వాస్తవ్యులు సేపును 4111 రూపాయలు సొంతం చేసుకోవడం జరిగింది శ్రీ సాయి సేవా సమితి భక్త బృందం పాల్గొన్నారు

# స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు

అక్షర విజేత సిద్దిపేట స్వచ్ఛతా హి సేవా 2024లో భాగంగా సిద్దిపేట మున్సిపాలిటీ స్ప్రింగ్ డేల్స్ స్కూల్‌లో స్వచ్ఛత క్విజ్ మరియు సైకిల్‌థాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది, పాఠశాల ప్రిన్సిపాల్, అదనపు శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, ఐటీసీ వావ్ కోఆర్డినేటర్ మరియు విద్యార్థులు ఐటీసీ వావ్ ఇ ఫౌండేషన్ సహకారంతో పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



అక్షర విజేత సిద్దిపేట 21 శతాబ్దపు శాస్త్రీయ నైపుణ్యాలకు వేదికైన 2 రోజుల సీసీఎల్ కార్యశాల సీసీఎల్ -ఐఐటి ఘండినగర్ వారి సౌజన్యంతో, సిద్దిపేట విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో 2 రోజుల పాటూ నిర్వహించబడి అబ్బురపరిచే అనేక కృత్యాలు ఆవిష్కృతమయ్యాయి.21 శతాబ్దపు నైపుణ్యాలలో కీలకమైన డైవర్జెంట్ థింకింగ్ ను పిల్లల్లో పెంపొందించడమే ధ్యేయంగా, ప్రతీ పనిలోనూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని ముందుకు సాగితే ఎన్నో ఆశ్చర్యకరమైన వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలియజెప్పే అనేక కృత్యాలతో కొనసాగిన సీసీల్ కార్యశాల సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎంతగానో ఆకట్టుకుంది. సైన్స్ మరియు గణిత ప్రదర్శనలు , ప్రయోగాత్మక మరియు అనుభవపూర్వక కృత్యాలు బోధనా పరంగా ఉపాధ్యాయులకు, అభ్యసన పరంగా విద్యార్థులకు అత్యుత్తమ సాధనాలను అందించడం జరిగినది.

కార్యశాలకు హాజరైన విద్యార్థులచేత సి సి ఎల్ ప్రతినిధులు విశాల్ గౌరవ్, రష్మి మరియు వంశీలు వివిధ కృత్యాలు నిర్వహించి, ప్రతీ కృత్యానికి గల కారణాలను ఆలోచింపజేసి వారిలో పరిశీలనా మరియు కార్యకారణ సంబంధాలను రాబట్టు నైపుణ్యాలను పెంపొందింపజేశారు.ఒక కాగితంతో జ్యామితీయ, సమరూపత మొ. పలు గణిత భావనలను పరిచయం చేశారు. అంతేకాకుండా పలు రకాలైన ఫజిల్స్ మరియు ఆటలను ఉపయోగించుకొని తార్కిక భావనలను పెంపొందించుకునే విధంగా వారు రూపొందించిన అనేకమైన కృత్యాలు అటు ఉపాధ్యాయులనూ, ఇటు విద్యార్థులనూ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

స్ట్రింగ్ ఆర్ట్ & పుష్ పిన్ ఆర్ట్ లతో అదరగొట్టిన బుడతలు:

అసలేమిటీ స్ట్రింగ్ & పుష్ పిన్ ఆర్ట్ ? అంకగణిత భావనలతో దారమును ఒక గుండ్రని కార్డ్ బోర్డ్ పై అల్లడం ద్వారా ఆంగ్ల అక్షరాలతో సిద్దిపేట జిల్లా పేరును రూపొందించారు.

పుష్ పిన్ లను కొన్ని రంగులలో మాత్రమే ఉపయోగించడం ద్వారా ఆసక్తికరంగా విక్రమ్ సారాబాయి మరియు ఏపీజే అబ్దుల్ కలాం గార్ల చిత్రాలను సి సి ఎల్ ప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు నాగరాజు మరియు చందన పర్యవేక్షణలో ఆవిష్కరించారు.

చూపరులను కనుతిప్పుకోలేని విధంగా చేసిన ఈ రెండు కృత్యాలు మొత్తం కార్యశాలకే తలమాణికంగా నిలిచాయి. ఈ రెండు కృత్యాలతో కలెక్టరేట్ సముదాయం సందర్శకులతో సందడిగా మారింది.వీటిని నేడు జిల్లా విద్యాధికారి శ్రీ శ్రీనివాసరెడ్డి నుండి కలెక్టర్ మను.చౌదరి ద్వారా జిల్లా కార్యాలయానికి అందజేయడం జరిగింది. వీటిని ఆసక్తితో పరిశీలించిన జిల్లా కలెక్టర్ నమూనాలు ఎంత ఆకట్టుకునేలా ఉన్నాయో వర్ణించలేమని ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇందుకు కారణమైన జిల్లా విద్యా శాఖ చొరవను అభినందించారు.

తాను విద్యార్థిగా ఉన్నపుడు ఉపయోగించిన స్ట్రింగ్ ఆర్ట్ ను మరలా ఇప్పుడు చూడడం ఎంతో ఆనందంగా ఉందని తన చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ రకమైన సృజనాత్మక మరియు వినూత్న కృత్యాల ద్వారా పిల్లల్లో సమగ్రాభివృద్ధి సాధ్యమౌతుందని , తప్పకుండా జిల్లా లోని అన్ని పాఠశాలల్లో సి సి ఎల్ బోధనా విధానాలను కొనసాగించాలని జిల్లా విద్యా శాఖను ఆదేశించారు

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు బేతి భాస్కర్, రామస్వామి మరియు రంగనాథ్, ఉపాధ్యాయులు నాగరాజు, చందన, బాల భాస్కర్, మహేష్, చిన్న బ్రహ్మయ్య, సత్య కుమార్, శ్రీనివాస్, సత్యనారాయణ, స్రవంతి ,ప్రసన్న, నరసింహారెడ్డి, వెంకటనారాయణ, రవీందర్ రెడ్డి, బాలరాజు మరియు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కోసం దేవాలయంలో బోర్ వేయించిన దాతలు





అక్షర విజేత మహబూబ్నగర్. మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం కేంద్రంలో లాల్కోట గ్రామంలో జరుగుచున్నటువంటి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆంజనేయ స్వామి,అయ్యప్ప స్వామి దేవాలయమునకు మంచినీటి బోరు వేయించిన ధాత వడ్ల గోవర్ధన్ చారి, తండ్రి గురుస్వామి. ప్రతి సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు దీక్షలో ఉన్నప్పుడు నీటి సమస్య విపరీతముగా ఉండేది అలాగే బ్రహ్మోత్సవాలలో దేవాలయంలో ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరా జరుగుచుండేదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరము అయ్యప్ప స్వాములు గ్రామ పెద్దలు వడ్ల గోవర్ధన్ చారి గురుస్వామి కి మంచినీటి సమస్యలు తీర్చుటకు సహకరించాలని విజ్ఞప్తి చేయగా వారు దేవాలయం కోసం గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు బోర్ ను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల తరఫున గ్రామ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భూమి అమ్మకం...?



అక్షర విజేత : వరంగల్ బ్యూరో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామానికి చెందినటువంటి ఎర్రమరెడ్డి లవకుశ రెడ్డి తల్లిదండ్రులైన ఎర్రమరెడ్డి రామచంద్రారెడ్డి, నర్సమ్మల జ్ఞాపకార్థం కోసం సర్వేనెంబర్ 446 లో గల13 ఎకరాల 20 గుంటల మొరిపిరాల శివారులో గల భూమిని ట్రస్టు నిర్మాణం కోసం రాసి ఇచ్చినారు. ఆ భూమిలో నిర్మాణం మొదలుపెట్టి పిల్లర్స్ కట్టి మధ్యలో ఆపేసి ఇప్పుడు ఆ భూమి అమ్మకానికి పెట్టినారు అని తెలిసి గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి అమ్మడానికి మేము ఒప్పుకోము ఇది మా ఊరికి సంబంధించిన భూమి మా ఊరి అభివృద్ధిలో భాగంగా ఉపయోగించుకుంటాము వేరే వాళ్లకు అమ్మడానికి మేము ఒప్పుకోము అని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు. చిన్న జీయర్ స్వామి గుడి కడుతున్నారని తెలిసి కిష్టాపురం గ్రామంలోని యువకులు దాదాపు 35 మంది విజయవాడకు వెళ్లి జీయర్ స్వామి ఆశ్రమంలో తమ సొంత డబ్బులతో ట్రైనింగ్ తీసుకుని వచ్చారు. వారికి ఆశ్రమ నిర్మాణం జరగకపోవడంతో సేవ చేసే భాగ్యం కోల్పోయామని వారు అంతా వేరే పనులలో చేరి జీవనం కొనసాగిస్తున్నారు మా పిల్లలు విజయవాడలో ట్రైనింగ్ తీసుకున్న ఉపయోగం లేక పోయిందని పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులంతా వాపోయారు. ఒకవేళ వారు అమ్మకానికి సిద్ధపడితే సంబంధిత అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు.

# గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి: మెదక్ జిల్లా గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఈ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.బుధవారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిపిఓ యాదయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు జరగవచ్చని తెలిపారు.ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామని వాటిని పరిశీలించి వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే చేయవచ్చని ఇంతకుముందు అసెంబ్లీ పార్లమెంట్ ఎంఎల్సీ ఎన్నికల వలె ఈ గ్రామ పంచాయతీ



ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. ప్రచురించిన ఓటర్ల జాబితాని గత పార్లమెంట్ ఎన్నికల ఓటర్ల జాబితా అయిన తేదీ. 08.02.2024 నాటి జాబితాని తీసుకొని వార్డుల వారిగా చేయటం జరిగింది.ఈ సమావేశంలో వివిధ పొలిటికల్ పార్టీ నిధులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ప్రత్యామ్నాయం

**-మెడికల్ కళాశాలకు రైతాంగ సాయుధ పోరాట యోధులు మద్దికాయల ఓంకార్ పేరు పెట్టాలి**

**-అమరవీరులను స్మరిస్తూ ఎంసిపిఐ(యు) కాగడాల ప్రదర్శన**



**అక్షర విజేత నర్సంపేట/** ప్రజా సమస్యల పరిష్కారానికి, దోపిడి విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ఏకైక ప్రత్యామ్నాయమని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు.

ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) – ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరిస్తూ కాగడాలు కొవ్వొత్తులతో నర్సంపేట పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సుమారు అయిదు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా జరిగిందని ఈ క్రమంలో అప్పటి నెహ్రూ ప్రభుత్వం నైజాం రజాకార్లకు అండగా నిలిచి ప్రజా ఉద్యమకారులపై నిరంకుశంగా కాల్పులు జరుపుతూ అణచివేత చర్యలకు పాల్పడి వేలాదిమంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని చివరకు ప్రజా తిరుగుబాటుకు నైజాం నవాబు తలవంచకు తప్ప లేదన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు కొన్ని ప్రజా అనుకూల చట్టాలు సాధించుకున్నారని తెలిపారు. ఇలాంటి ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రైతాంగ పోరాటాన్ని వక్రీకరించి మతాన్ని అంటగట్టడం బిజెపికే చెల్లిందన్నారు. నేటి పాలకుల సైతం నైజాం నవాబు వలె పాలన కొనసాగిస్తూ ప్రజలకు చెందాల్సిన సంపదను దోపిడిదారులైన పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ విధానాల రూపొందిస్తున్నారని ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే శ్రామిక వర్గ హక్కులను హరించి పోరాడితే అణచివేసేందుకు చట్టాలను మారుస్తున్నారని మన ప్రాంతాన్ని మనమే పాలించుకున్న నేటికీ నిలువ నీడలేని పేదలు 40 శాతంగా ఉన్నారని వివిధ రకాల భూములన్నీ అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకునే పాలకూడే లేదని ఇలాంటి పరిస్థితుల్లో నాటి తెలంగాణ రైతంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ మార్క్సిస్టు యోధుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ త్యాగనిరతి ఎంతో ఆదర్శనీయమని అలాంటి నాయకుని ఆదర్శాన్ని గుర్తించడంలో పాలకవర్గాలు వివక్షత పాటించడం సరైనది కాదని తక్షణమే నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కళాశాలకు ఆ మహనీయుని పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం కలకొట్ల యాదగిరి జన్ను రమేష్ డివిజన్ నాయకులు హనుమాన్ల రమేష్, మార్త నాగరాజు, గజవెల్లి జగపతి రవి జన్ను జమున గడ్డం స్వరూప తదితలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు



# తాండూరు పట్టణంలోని గత ప్రభుత్వం స్థలం కబ్జా పై జరిగిన వివాదం ఎమ్మెల్యే ఎన్నికలలో మలుపు



**అక్షరవిజేత, తాండూరు :** తాండూరు ప్రముఖ వ్యాపారవేత ఓ ప్లాట్ వివాదంలో గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్లాట్ ప్రభావం కొంతవరకు పడి రాజకీయాల్లో మార్పు వచ్చింది. ఈది కొంతమంది రాజకీయ నాయకుల విశ్లేషణ,నేడు అదే ప్లాట్ కబ్జాల వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. అన్ని హక్కులు తనకే ఉన్నాయని కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని ఆ ప్లాటును స్వాధీనం చేసుకోవడానికి నేడు వెళ్లడంతో ఆ ప్లాట్ వివాదం తాండూర్ లో మరో మారు రచ్చ రచ్చ గా మొదలైంది. రెండు వర్గాల మధ్య వివాదాలు తలెత్తాయి.

దీంతో ఆ వివాదం తాండూర్ డీఎస్పీ కార్యాలయానికి చేరింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి తాండూర్ పట్టణ శివారు హైదరాబాదు రోడ్డు మార్గంలో సర్వే నంబర్ 5 నందు తాండూర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత కటకం వీరేందర్ వారి అన్న ఇద్దరు కలిసి 760 స్థలాన్ని 2015 లో కొనుగోలు చేశారు. కొన్న తర్వాత అక్కడ కొన్ని నెలలకు ఒక బోరు వేయడంతో ఆ స్థలం మాదే అని పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఇర్ఫాన్ ఆ స్థలం జిపిఏ హోల్డర్ నేను అని పేరుకొంటూ ఆ స్థలం ను కబ్జా చేశారని కొనుగోలుదారులైన కటకం వీరేందర్ పై పోలీస్ స్టేషన్లో అప్పట్లో కేసు నమోదు చేసారు.దీంతో ఈ బుధవారం కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉండడంతో కటకం వీరేందర్ తన స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు వెళ్లాడు.దీంతో వీరేందర్ కి చెందిన కొంతమంది, మరో వర్గం కు చెందిన కొంతమంది మధ్య తీవ్ర వావివాదం జరగడంతో అక్కడ ఉధృత పరిస్థితి నెలకొంది.పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఇరు వర్గాలను పంపించారు. ఈ విషయం పై తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి ఇరు వర్గాల ఇర్ఫాన్ వారి అనుచరులు మరియు వీరేందర్ అనుచరులు డిఎస్పీ ముందు వాదోపవాదనాలు వినిపించారు.

అనంతరం వీరేందర్ మీడియాతో మాట్లాడుతూ గతంలో తాను కొనుగోలు చేసిన విషయాన్ని జరిగిన సంఘటనను తెలిపారు. తాను మాజీ చైర్ పర్సన్ మరిది కుటుంబ సభ్యుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని కొన్ని నెలల తర్వాత అప్పటి నుంచి కొంత మంది ఇబ్బంది సృష్టించారని కానీ ఇప్పటివరకు సరియైన పత్రాలను చూపించడం లేదని వాపోయాడు. సరైన లింకు డాక్యుమెంట్లను చూపించకుండానే జిపిఏ ఓల్డర్ అంటూ ఆక్కడ ఉన్న సర్వే నంబర్ లో ఉన్న స్థలాన్ని తమదే అంటూ దబాయిస్తున్నారని అన్నారు.మరోవైపు ఇర్ఫాన్ మాట్లాడుతూ...ఆ స్థలం కొందరి నాయకుల అండలతో ఈరోజు ఏకంగా 100 మందితో స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం చేశారని ఆరోపణలు చేసారు.వారిపై ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఇది తనకు జీపీఏ చేయడం జరిగిందని దీనిపై పోరాటం చేస్తామని అన్నారు.

**ఇది ఇలా ఉండగా..**



తాండూరు లో జరుగుతున్న ప్లాట్ ,భూ విషయంలో పలు వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు ,మేధావులు పలు వాదనలు వినిపిస్తున్నారు, తాండూర్లో కొంతమంది జిపిఏ హోల్డర్స్ అని హక్కు లేకున్నా కూడా తమే హక్కుదారులమని భూ ఫ్లాట్ల పై పంచాయతీలు పెడుతూ భూవివాదాలు సృష్టిస్తున్నారని అంటున్నారు. నిజమైన హక్కుదారులు మాత్రం ఇప్పటివరకు కూడా తెరమీదకి తీసుకురాకపోవడం పై పలు

# వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా డాక్టర్ శ్రీ లక్ష్మి



**అక్షర విజేత నర్సంపేట/** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం పశు వైద్యాధికారిని డాక్టర్ శ్రీ లక్ష్మి వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మెరుగైన వెటర్నరీ వైద్య సేవలు అందించేలా కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు

# భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

**-వినాయక నిమర్జనం**

**-అన్న దాన కార్యక్రమం**

**-మట్టి గణపయ్యను పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం**



**అక్షర విజేత షాబాద్:** షాబాద్ మండల పరిధిలోని చెర్లగూడ గ్రామములో బుధవారం ఉదయం 7 గంటలకు గణపతి పూజ చేసి అనంతరం హనుమాన్ నామస్మరణ, నలుగురు దంపతులతో యజ్ఞం, అన్న దాన కార్యక్రమం, షాబాద్ శిశుమందిర్ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమం అనగా కోలాటం, చెక్క భజన, చెర్లగూడ గ్రామానికి చెందిన బెన్నూరి ప్రవస్వి భరత నాట్యం, భజన కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి వినాయక సేవ సమితి ఆహ్వానం మేరకు షాబాద్ సి ఐ కాంత రెడ్డి హాజరైనారు. మట్టి గణపతులను పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దామని వినాయక సేవ సమితి సభ్యులు పేర్కొన్నారు. వినాయక నిమర్జనం సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం భజన పాటలతో ఆట పాటలతో గణపయ్యను గ్రామములో శోభ యాత్ర తీసి తీర్థ ప్రసాదం వితరణ చేసి అనంతరం చిన్నారులతో ఉట్టి కార్యక్రమం నిర్వహించి, షాబాద్ చెరువుకు తీసుకెళ్లి వినాయక నామాలు పలుకుతూ వినాయకుని నిమర్జనం చేసారు. ఈ కార్యక్రమంలో వినాయక సేవ సమితి సభ్యులు, చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

# 63 అడుగుల మట్టి వినాయక విగ్రహ నిమజ్జనంలో పాల్గొన్న మేయర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** పోచమ్మ గల్లి శ్రీ రవితేజ యూత్ 63 అడుగుల మట్టి వినాయక విగ్రహ నిమజ్జనం కార్యక్రమాన్ని పంచామృతాలతో మేయర్ నీతూ కిరణ్, 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ విజయ్ బాబు కలిసి ప్రారంభించారు. యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు గ్రాముల బంగారం లక్కీ డ్రాను మేయర్ చేతుల మీదుగా తీశారు.ఈ లక్కీ డ్రాలో నాందేవ్ వాడ కు చెందిన దిగంబర్ కి వెళ్లగా వారికీ ఫోన్ ద్వారా సందేశం అందించి 5గ్రాముల బంగారు బిళ్ళను మేయర్ చేతుల మీదుగా అందించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యూత్ సొసైటీ వారు గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తూ పర్యావరణ పరిరక్షణ కు చేస్తున్న కృషిని కొనియాడారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com